


వెంకట్రాయపురం జమీందారుగారి మామిడి తోటలో పక్షులు గూళ్ళవేపు కొరవేయసాగాయి. అస్తమిస్తున్న సూర్యుడి అరుణోజ్జ్వలకాంతి ఉదయించే చంద్రుడి ధవళకిరణాలలో కలిసి పోయింది.

మధ్యాహ్నంనుంచి పండ్లతోటకి కావలా కాసిం తర్వాత ఇంటికి బయల్దేరాడు పులిగాడు. చేతికర్ర వాటంగా భుజంపైన పెట్టి ఠీవిగా నడిచిపోగాడువాడు. మధ్యాహ్నం తిన్న అన్నం ఎప్పుడో అరిగి పోయి కడుపు గాండ్రించ సాగింది. గుడిసె చేరడం, నాలుగు కడవల నీళ్ళు పోసుకోవడం, కూతురు లక్ష్మి వేసే అన్నం తినడం ప్రతిరోజు వాడి సాయంకాల కార్యక్రమం.

మెలితిరిగిన కండలు పుష్టాస్యంతో పొగిపా వయసు మించని శిరసు పులిగాడిది. వెంకట్రాయపురం పెద్ద జమీందారు వయసులో వున్నరోజుల్లో వారికి కుడిభుజం పులిగాడు. పెద్ద దొరగారి హయాంలో పులిగాడికి గిరాకీ అంతా ఇంతా కాదు. వేటకు తయారుకావాలంటే తప్పుకు దగ్గర్నుంచి, కోటలు కాలిచి దర్బారుహాల్లో పులి నోరు తెరిచి అవలించేదాకా పులిగాడుండాల్సిందే. రాజావారి గుండెబలంతో ఇవాళ మారిపోయిందిగాని, పులిగాడి వాటికి ఎదురు నిల్చిన మొనగాడు లేడు. మొత్తం జమీందారీలో వాడి సాటి వీరుడు, ఇంకా బ్రతికిన మృగం లేదు.

కాని కాలప్రభావంవల్ల వాడికి కొంత సుఖి కలిగింది. ఎందుకంటేనేమో ఈ పాటి గిరాకీ తగ్గి మళ్ళీ మరోసారి వెలుగుతూనుకోవచ్చని వాడి కుండికాని మనసులో కొంతభయంకూడా తొంగిచూచింది వాడికి. చేతికర్ర తుపాకీలాగా పట్టుకుని ముల్లుమీద వెన్నెల్లోకి గురిచూచాడు వాడు.

"హాయుల్లి౦ది—గురిచూపుగా నిల్చు" అను కున్నాడు. తుపాకీకి పనిలేకుండా తుప్పుపట్టిందేమో నన్నభయం వేసింది వాడికి. అలోచనల్లో వాడికి పోయిన హాయంగా గమనానికి వచ్చింది. నాగు పక్కన మంచెమీద కూర్చుని రాజాగారితో రెండు రోజులు కాచి, చంపిన పెద్దపులి గుర్తుకొచ్చింది వాడికి. దర్బారుహాల్లో రాజావారి సింహాసనానికి ఎదురుగా వుంచారు దానితలను.

"పులిగా, ఈపులిరా నీది!" అన్నారాయన బొచ్చి చూచి.

లేదు దొరా! ఏం కోరలు దొరా! మొకమంటే ఇది!" అన్నాడారోజు వాడు పొంగిపోతూ ....

"ఆరోజులే పోయినయి. మళ్ళీ పిరోజ్ !" అనుకున్నాడు వాడు.

గుడిసెకాడికి చేరేపట్టికి బాగా చీకటిపడ్డా వెన్నెల్లో దారికన్పిస్తూనే వుంది.

గబుక్కున ఆగాడు పులిగాడు. నీడల్లో ఏదో గదిలినట్లు అలికిడి అయింది. పులిగాడు తటాలున కర్రవిత్తి పట్టుకున్నాడు. కారంరోజుల్నుంచీ మా మామిడిపళ్ళు కొట్టేస్తున్న రాజిగాడి ముఠాగాళ్ళని అనుకున్నాడు. రెండడుగులు ముందువేసి ఆగాడు.

"ఎవర్రా అది!" అనిఅరిచాడు నీడల్లోకి చూస్తూ లోనికి జొరబడుతూ.

జవాబుగా అరడుగుల ఎత్తున మిణుగురు పురుగులాగా వెలిగిందొక కాంతి. విగ్రహం నిలిచింది. మామిడిఆకుల మధ్యలోంచి పడే వెన్నెల గజిబిజిలో పులిగాడికి ఆజాను బాహువు విగ్రహం కనబడింది—

"ఎవర్రా అది! జవాబు చెప్పు! వినపది?" అన్నాడు బిగ్గరగా మళ్ళీ—అడుగు జాగ్రత్తగావేస్తూ పులిగాడు.

"పులిగా!" అంది గంభీరంగా ఆరడుగుల విగ్రహం. మిణుగురుపురుగు కాంతి కింద కొచ్చింది.

కంఠస్వరం అమాంతమ్మగానే పులిగాడు చలించిపోయాడు —

"అప్పుడేనా దొరా! జమీందారా! పండ్లు కొట్టుకోడాని కెంత ముందో తప్పాడుకుండారు మాడలేదొరా—" అన్నాడు గొంతు తగ్గింది. వినయంగా.

"పరవాలేదులే—ఎలా వుందిపెరి వంట— వయుమేనా?"

"అదేదొరా! పరవాలే—మీ దొరా! కాదినకాయ కాయక ముందే పోరిపోతుంటే — వెయ్యికళ్ళతో కాపుకాచినా దబుక్కున మాయమవుతుండాయి దొరా—మొన్నగావాళ్ళు మీకోసమని పెద్దమామిడి పండ్లు పంపుదామని వుంచినా గుడిసెదావట— మాపటేల కున్నాయి దొరా—పొద్దుగాల జాస్తామ గదా— పిత లేయినయ్యా—"

మాట్లాడుతున్న విగ్రహం చేతిలో సిగరెట్టు పారేసింది.

"పులి— కాసిని మంచినీళ్ళు కావాలోయ్—"

"పిత్తం —అదేగుడిసె— మంచం వాల్చా తా— కూకోండి— కడవతో తీసుకొస్తా— మా కాద గలాసుల్లేవుగదా దొరా".

అర్ధరాదిన టేసిళ్ళు మట్టిపాత్రల్లోనే తాగు తారు తెలుసా! చాలా మంచిది." అన్నారు మంచం మీదినుంచి చిన్నరాజావారు ఠీవిగా రెండో సిగరెట్టు వెలిగించి.

"ఒక్క చణం దొరా, అదిగదే బావి—చణంలో వస్తా" అని కడవ తీసుకుని పరుగెత్తాడు బావి కాడికి పులిగాడు.

చిన్నరాజావారు నోటినిండా పొగపీల్చి వొదల సాగారు.

పులిగాడు అవతలికి పోగానే అటూ ఇటూ చూశాడు. మెల్లిగా వినపడీ వినపడకుండా పిల్చాడు.

"లచ్చి"

"ఊఁ" పక్కనే వినబడింది లక్ష్మి.

"విజంగా మీనాన్న చూడలేదు కదా!"

"ఊహు!"



